విశాలాంధ్ర కృష్ణా జిల్లా

మహిళా పోలీస్‌కు సత్కారం

విశాలాంధ్ర -కూచిపూడి: మహిళా దినోత్సవ సందర్భంగా మొవ్వ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ-2 సచివాల య మహిళా పోలీస్ కాగిత రేవతికి సత్కారం లభించింది. ఈ విషయాన్ని మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు సి.డి.పి.వో. పి.భానుమతి శుక్రవారం వెల్లడించారు. ఆమెను కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజబాబు రేవతిని సత్కరించి జ్ఞాపికను అందజేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి రామకృష్ణ, జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికా రాము, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ సువర్ణ, డిఎంహెచ్ఓ డాక్టర్ జి.గీతా బాయ్, మచిలీపట్నం మేయర్ చిటికెల వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారని వివరించారు. ఈమెతో పాటు మొవ్వ సెక్టార్ సూపర్వైజర్ అబ్దుల్ సలీమున్నీసా పాల్గొన్నారన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - గుడివాడ : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో అంత ర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహిం చారు. శుక్రవారం స్థానిక కెటిఆర్ మహిళా కాళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్ అధ్వర్యంలో కేటీఆర్ కళాశాల ప్రిన్సిపల్ వి. సుజాత, వైస్ ప్రిన్సిపల్ ఎం.గాయత్రి, ఎజికె హెచ్.ఎం ఇన్‌చార్జి ఎం.శ్రీలక్ష్మి ఉపాధ్యాయురాలు విజయలక్ష్మిలను ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, నవభారత్ ఖాదీస్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, తెలుగుభాషా సమన్వయకర్త డిఆర్‌బి ప్రసాద్, సభ్యులు బొగ్గవరపు తిరపతయ్య, జాజుల తాతారావు, కంతేటి హరిబాబు, అమ్మన్నబాబు, శివనాగలక్ష్మి, చంద్రశేఖర్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర - ఘంటసాల: కృష్ణాజిల్లా ఘంటసాల మండల పరిధిలోని శ్రీకా కుళం గ్రామంలో శీలంవారి పాలెంకు చెందిన నిరుపేద కుటుంబానికి ఎంపీటీసీ సభ్యులు తాడికొండ చిన్న, జనసేన యువత సీలింగ్ ఫ్యాన్, 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు రూ 2 వేల నగదును శుక్రవారం ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లా రిచిత్, మాదాసు వినయ్, కోన హరీష్, సుగ్గున పవన్ కుమార్, మాదాసు విజయ్, తాడికొండ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో హోరెత్తిన గుడిదిబ్బ

విశాలాంధ్ర - కృత్తివెన్ను: శివరాత్రి మహా పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు శివాలయానికి తరలి రావడంతో గుడిదిబ్బ పరిసర ప్రాంతాలు శివనామ స్మరణతో హెూరెత్తింది. శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి, శ్రీ రమ సమేత సత్యనారాయణ స్వామి వారి దేవాలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన స్వయంభూ స్వామివారి దేవాలయం కావడంతో ఈ దేవాలయానికి భక్తులు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. శుక్రవారం దాదాపు 70 వేల మందిని 70 వేల నుండి లక్ష మంది భక్తులు వచ్చినట్లుగా అంచనా వేస్తున్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ మేనేజర్ సింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారి దర్శనానికి భారీగా తరలివచ్చారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిత్య అన్నదానాన్ని కొనసాగించారు. బందరు మాజీ పార్లమెంట్ సభ్యులు బాడిగ రామకృష్ణ ట్రస్టు ఆధ్వర్యంలోనూ, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కూనసాని నసాని నాగబాబు ట్రస్టు ద్వారా భక్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంచి సేద తీర్చారు. బందరు మాజీ పార్లమెంట్ సభ్యులు రామకృష్ణ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ బోర్డు చైర్మన్ పట్టపు నాగేశ్వరావు, కొక్కిలిగడ్డ బాపూజీ, పట్టపు ప్రసాదు, ఒట్టికూటి విశ్వేశ్వరరావు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

మండలంలో ఘనంగా మహాశివరాత్రి

విశాలాంధ్ర -పెదపారుపూడి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని గురువిందగుంట, యలమర్రు, వెంట్రుప్రగడ, తదితర గ్రామాలలో శివాలయాలు శివ భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుండి శివునికి అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అదే రోజు రాత్రి 12 గంటల వరకు ఉపవాసం ఉంటూ రాజేశ్వరి దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు గురువిందగుంట గోకర్ణేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు పిల్లలమర్రి మధుసూదనాచారి, పిల్లలమర్రి వాసుదేవ మూర్తిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర -గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరులోని పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు నిర్వహించే మహిళలను, మహిళా గ్రామ వాలెంటీర్లను, కార్యాలయ మహిళా సిబ్బందిని డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గమ్మను ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ ముందుగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన జరుపుకుంటారని మహిళలు సాధించిన విజయాలు మరియు లింగ సమానత్వం మరియు మహిళల హక్కుల గురించి అవగాహన పెంపొందించడంలో వారి ప్రయత్నాలను గుర్తించడానికి ఈ రోజు అంకితం చేయబడిందని ఆమె అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడంతోపాటు జీవితంలోని అన్ని రంగాల్లో వారికి సాధికారత కల్పించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పేందుకు ఇది ఒక ముఖ్యమైన సందర్భమని ఆమె పేర్కొన్నారు. నేటికీ మహిళలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, వాటిని అధిగమించే ప్రయత్నం ప్రతి మహిళ చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పంచాయితీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, చిన్నగొన్నూరు సర్పంచ్ కొటప్రోలు నాగు, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట: కాగిత

విశాలాంధ్ర-పెడన : మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం అని పెడన నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పెడన పట్టణ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పెడనలోని ముస్లిం ప్రముఖు లను, పెద్దలను కలసి తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని, వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేసి మైనారిటీలకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. పెళ్లి కానుక పథకం కింద రూ.10 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కొనసాగించలేకపోయారని ప్రశ్నించారు. వక్ఫ్ భూములు అక్రమంగా కబ్జాకు గురవుతున్నాయని, టీడీపీ మళ్లీ అధికారంలోకి రాగానే వక్ఫ్ ఆస్తులను కాపాడుతా మని హామీ ఇచ్చారు. ముస్లింల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది టీడీపీయేనని జగన్ ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను టీడీపీ అధికారంలోకి రాగానే పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త పంచకర్ల సురేష్, మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యాం (హన్ను), పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, మాజీ వైస్ చైర్మన్ పూలబాబు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు సాధన బోయిన ఏడు కొండలు, రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి హమీ దుల్ల (గుజ్రాల్)ఖదీర్, దాదా, గఫార్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అవనిగడ్డ : మహిళలు లేని సమాజం ప్రమాదకరమని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో రచయత్రి సింహాద్రి పద్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారితే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. పోషకాహారంతో శారీరక ఆరోగ్యంతో పాటు మనోబలాన్ని కూడా మహిళలు పెచుకోవలసిన అవసరం నేటి సమాజంలో ఉందన్నారు. దేశాభివృద్ధిలో మహిళలు కూడా భాగం కావాలని, నేడు గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారన్నారు. అన్నీ రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు పురుషులతో సమానంగా ఏ రంగంలోనైనా తాను ప్రతిభ చూపగలం అంటూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారన్నారు. గతం కన్నా నేడు మహిళలకు ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాణించడం ద్వారా మరింత మహిళా శక్తి సామర్థ్యాలను రుజువు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, చల్లపల్లి వాసవీ క్లబ్ అధ్యక్షురాలు అమరవాణి, ఆర్ అండ్ బి డిఇ వరలక్ష్మీ, ప్రభుత్వ వైద్యశాల హెడ్ నర్స్ రాజ్ కుమారి పలు రంగాల్లో నిష్ణాతులైన మహిళలు, యువనాయకుడు సింహాద్రి తనయుడు వికాస్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు,పోస్ట్‌మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొని పంచాయితీ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు, పలు రంగాల్లో నిష్ణాతులైన మహిళలను దుసాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

మైమరపించిన కూచిపూడి నృత్యాభిషేకం..

విశాలాంధ్ర-కూచిపూడి: మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం నాట్య క్షేత్రమైన కూచిపూడి అగ్రహారంలో నాట్య కళాకారులు 'నృత్యాభిషేకం'లో ప్రదర్శించిన పలు అంశాల అందెలసవ్వడులతో మార్మోగిన కూచిపూడి పులకరించింది. కేంద్రీయ విశ్వవిద్యాలయం (హైదరాబాద్) విశ్రాంత ఆచార్యులు, నాట్య లెజెండ్, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కళాతపస్వి, కళా రత్న పసుమర్తి రామలింగ శాస్త్రి పర్యవేక్షణలో శుక్రవారం రాత్రి నుంచి తెల్లవారుజాము (శనివారం) వరకు సుమారు పది గంటలపాటు నిర్విరామంగా కొనసాగిన పలు నృత్య ప్రదర్శనలు రసజ్ఞులైన ప్రేక్షకులను మైమరిపింపచేసిరక్తికట్టాయి. "అంబాపరాకు... దేవి పరాకు అంటూ అంబ ప్రార్ధనతో శ్రీకారం చుట్టిన నాట్య ప్రదర్శనలు తాండవ నృత్యనోచకరీ గజానన.. గణపతి ప్రార్ధన అంశం అనంతరం పూజా నృత్యమైన బ్రహ్మాంజలి,"లతో పాటు భక్తి సంబంధమైన అంశాలతో తమిళనాడులోని ఆధ్యాత్మిక కేంద్రమైన చిదంబరంలో శ్రీ నటరాజ స్వామి సన్నిధిలో ఈ పర్వదినాన నిర్వహించే నిరంతర నాట్య ప్రదర్శన ప్రక్రియ స్ఫూర్తితో తొలిసారిగా ప్రయోగాత్మకంగా కొనసాగించిన ఈ నిరంతర నాట్య ప్రదర్శనలకు ఆహుతులనుంచి విశేషమైన స్పందన లభించింది. తెలంగాణ రాష్ట్రం నుంచి తరలివచ్చిన వందమందికి పైగా ఆయన శిష్య, ప్రశిష్యులైన నాట్యకళాకారులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలకు అవసరమైన శ్రీ సిద్దేంద్ర యోగి కళావేదికను వేలాది రూపాయలను వెచ్చించి పునరుద్దరించి శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి పాలకమండలి పూర్తిగా సహకరించారు. అలాగే నాటి నేటి నాట్యాచార్యులు, నాట్య నిష్ణాతులుసైతం ఆచార్య పసుమర్తిరామ లింగశాస్త్రి శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించి విజయవంతనికితోడ్పడ్డారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా నృత్యాభిషేకంలోపాల్గొన్న కళాకారులను అభినందించారు. ఇదే సమయంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నందికేశ్వరునికి అభిషేకం, రామలింగేశ్వరునికిలింగోద్భవ అభిషేకాలు నిర్వహించారు.

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర - గుడివాడ : పట్టణంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా శుక్రవారం తెల్లవారుజాము నుండి బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం, గౌరీశంకరపురం లోని చిన్న శివాలయం, బేతవోలులోని శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థానం, బైపాస్ రోడ్డులోని శ్రీఉమా నాగలింగేశ్వర స్వామి క్షేత్రం, తదితర దేవస్థానలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. స్వామివారికి వేద పండితులు విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

శని త్రయోదశితో మహాశివరాత్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : 144 సంవత్సరాలకు ఒక సారి శని త్రయోదశితో కూడిన మహాశివరాత్రి ఈ సంవత్సరం రావడం ఒక అద్భుత యోగం. ప్రతి ఒక్కరి జీవిత కాలంలో ఒక్క సారి మాత్రమే సంభవించే అరుదైన విషయం అని ఇది అత్యంత పుణ్యకాలం అని శ్రీ వాసవీ అమ్మవారికి ఆరాధ్యులైన నగరేశ్వర స్వామి వారికి 102 మంది ఆర్యవైశ్యులు అవనిగడ్డ ఆర్యవైశ్య సోదరి సోదరిమణులు ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం ఆధ్వర్యంలో ఆరాధ్య కులదేవత వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర పరిశీలించి చూడగా ఆమె జీవితం అంతా కూడా కులదైవం అయిన నగరేశ్వర స్వామి వారినే కొలిచినట్లుగా తెలుస్తుంది. ఆమె ఆత్మార్పణ సమయంలో ఆమెతో పాటు 102 మంది ఆర్యవైశ్యులు త్యాగనిరతిని ప్రశంసిస్తూ వారి ఐక్యతను, సంఘటిత శక్తిని స్ఫూర్తిగా తీసుకుంటూ 144 సంవత్సరాలకు ఒక సారి వచ్చే శని త్రయోదశి శివరాత్రి అత్యంత పుణ్యకాలం కావడంతో వాసవీ అమ్మవారికి నగరేశ్వర స్వామి వారికి అవనిగడ్డ శివాలయంలో అమ్మవారి పేరు మీదుగా పరమశివుని లింగోద్భవ సమయంలో గంధం, విభూది, ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవునెయ్యి, పసుపు, కుంకుమ, డ్రైఫ్రూట్స్ తేనెతో కలిపి స్వామి వారికి అభిషేకాలు చేశారు. శుక్రవారం సాయంత్రం శివరాత్రి పర్వదినం సందర్భంగా అవనిగడ్డ శివారు కొత్తపేట కృష్ణానది ఒడ్డున గోపూజ చేసి అమ్మవారికి సంకల్పం తెలిపి మంగళ వాయిద్యాలతో అభిషేక ద్రవ్యాలను 102 కళస బిందెలతో కృష్ణానదీ జలాలను నింపుకుని అమ్మవారి నామ స్మరణతో ఊరేగింపుగా శివాలయానికి తరలివచ్చారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో వృద్ధి చెందాలనే సంకల్పంతో ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు ఆర్యవైశ్య నిర్వాహకులు తెలిపారు.

శ్రీకాకుళంలో అన్న సమారాధన

విశాలాంధ్ర - ఘంటసాల: కృష్ణాజిల్లా ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఏకరాత్ర ప్రసన్న మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), శ్రీరామ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ అన్న సమారాధనలో 10,000 మంది పాల్గొన్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, కొండవీటి కోటి, మాదాసు వినయ్, కోన హరీష్, మేక పుల్లయ్య, జీళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తినిచ్చేలా మైత్రీ ఫౌండేషన్ సేవలు

విశాలాంధ్ర-మచిలీపట్నం: నలుగురికి సేవ చేయాలనే సంకల్పంతో మైత్రి ఫౌండేషన్ సేవలు చేయడం అభినందనీయమని ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు అన్నారు. శుక్రవారం మైత్రీ ఫౌండేషన్ 300 కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక నోబెల్ కాలనీ లోని ఈవిల్లిన్ గర్ల్స్ హెూమ్ నందు జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైత్రీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పగా, స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని, ప్రత్యేకించి బాలబాలికల కోసం రూపొందించిన కార్యక్రమాలు ఉన్నత విలువలు తో కూడి ప్రతి ఒక్కరిలో సమాజ సేవ పట్ల ప్రేరేపణ కలిగించే విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. అంతేకాకుండా అతి తక్కువ కాలంలో నే 300 ఈవెంట్స్ పూర్తి చేయడం నిజంగా చాలా గొప్ప విషయం అని మైత్రీ ఫౌండేషన్ సభ్యులు అందరూ సైనికులులా పని చేస్తున్నారని ఆయన వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, అధ్యక్షులు వేణు కుమార్ కార్యదర్శి రాధా కృష్ణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం: కుమార్ రాజా

విశాలాంధ్ర-కూచిపూడి: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగులేస్తానని, పల్లెబాటలో భాగంగా శుక్రవారం రాత్రి కొండవరం గ్రామంలో కుమార్ రాజా పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నెం.1గా నిలిపి చూపిస్తానని వర్ల హామీ ఇచ్చారు. పల్లెలు దేశాభివృద్ధికి తొలి అడుగు లాంటిదనేసూత్రాన్ని బలంగా నమ్ముతాననిపామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు పల్లెబాట 33వ రోజులో భాగంగా మొవ్వ మండలం మొవ్వ జె.జె.నగర్, కొండవరంగ్రామంలో పర్యటించారు. ఐదేళ్లుగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా పైసా అభివృద్ధి పనులు చేసింది లేదని,. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలో ముఖ్యమంత్రే పంచాయతీల నిధులు దోచేశాడనిఆరోపించారు.. గ్రామాల్లో తిరుగుతుంటే ప్రభుత్వం పల్లెల్ని ఎంత నిర్లక్ష్యం చేసిందో కళ్లకు కడుతోందని,. తాగునీటి కోసం కూడా ప్రజలు అవస్థలు పడుతున్నారని. మురుగు పోయే మార్గం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.చెత్తపై పన్ను వేసే ప్రభుత్వానికి కాలువల్లో పేరుకుపోయిన మురుగు తీయాలనే ఆలోచన లేదని దుయ్యబట్టారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి, పచ్చదనానికినిలువుటద్దంలా మార్చుకుందామని. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, జెండా ఎగురవేయడం తథ్యమని జోస్యం చెప్పారు. గెలిచిన తొలి రోజు నుండీ గ్రామాభివృద్ధికికట్టుబానిసలా పని చేస్తా. నియోజకవర్గంలోని ప్రతి గ్రామన్నీఅభివృద్ధిలో దేశంతో పోటీ పడేలా చేస్తానని వర్ల కుమార్ రాజా ప్రమాణం చేశారు. బీసీలను ఆర్థికంగా సామాజికంగా మెరుగైన జీవితం అందించడమే లక్ష్యంగా బీసీ డిక్లరేషన్ ప్రకటించడంపై వర్ల కుమార్ రాజా హర్షం వ్యక్తం చేశారు. పల్లెబాట పాదయాత్రలో భాగంగా మొవ్వ కొండవరం, పెదముత్తేవి గ్రామాలలో.పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.జగన్మోహన రెడ్డి బీసీలకు చెందిన సబ్ ప్లాన్ నిధులు రూ.75 వేల కోట్లు దారి మళ్లించాడని. వేలాది మందిపై దాడులకు పాల్పడ్డారని వందలాది మందిని హత్య చేశారనిఆరోపించారు.బిసిల రక్షణ కోసం చట్టం తీసుకొస్తామని ప్రకటించడం చంద్రబాబుకు బీసీల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు. జగన్ రెడ్డి ఇన్నాళ్లూ బీసీలకు చేసిన ద్రోహాన్ని గుర్తించారు. ఇకపై జగన్ రెడ్డి చేతలు కుదరవు. 2024 ఎన్నికల్లో జగన్ రెడ్డి కుర్చీని బీసీ సమాజం మడతపెట్టయడంతథ్యమని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, మండల కార్యదర్శి వీరంకి దాసు, సర్పంచ్ ఉప్పలపాటి నాగలక్ష్మి ప్రసన్న, ఉప్పలపాటి కిరణ్ కుమార్, పార్లమెంట్ నాయకులు, నియోజకవర్గం నాయకులు, నియోజకవర్గ తెలుగు మహిళలు,అనుబంధ సంఘాల నాయకులు,జనసేన నాయకులు, పాల్గొన్నారు.

అంతా శివమయం..

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమలో శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. వేకువ జాము నుండే భక్తులు కృష్ణానదితో పుణ్య స్నానాలు ఆచరించి అవనిగడ్డలోని రాజశేఖర స్వామి వారి దేవస్థానం మండల పరిధిలోని వేకనూరు ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయం, మండల పరిధిలోని దక్షిణ చిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణానదీపాయల నడుమ వెలసిన బాలశివశంకర భగవాన్ ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించి స్వామి వారి తీర్ధప్రసాదాలను స్వీకరించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వార్లను ఆయా ఆలయాల అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. బాలశివశంకర్ భగవాన్ ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించగా, రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థాన ట్రస్ట్‌బోర్డు చైర్మన్ సింహాద్రి రామనాధన్‌బాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో 6000 మందికి అన్నదానం : రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 6 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల మాస శివరాత్రిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అన్నసంతర్పణ కార్యక్రమంలో భాగంగా శివరాత్రి సందర్భంగా స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు సామూహికంగా లింగాష్టకం, లలిత సహస్రనామ పారాయణం గావించారు. ప్రతి నెల నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో 3 వేల మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండగా, మహాశివరాత్రి సందర్భంగా 6 వేల మంది భక్తులు పైగా అన్నప్రసాదాలను స్వీకరించారు. అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చిరిచింతలలో జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - గుడివాడ : రూరల్ మండలం చిరిచింతల గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహవిష్కరణను బాపట్ల ఎంపీ నందిగం సురేష్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)లు ఆవిష్కరించారు. శుక్రవారం రూరల్ మండలంలోని చిరిచింతల గ్రామ సెంటర్లో బాబు జగ్జీవన్‌రాం విగ్రహని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విగ్రహాల ఏర్పాటుకే పరిమితం అయ్యేవని, కానీ సీఎం జగన్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, పూలే లాంటి మహానుయుల స్ఫూర్తితో పాలన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దె పుష్పరాణి, ఏఎంసీ చైర్మన్ మట్ట నాగమణి, నాయకులు సింగవరపు ఝాన్సీరాణి, చందనపల్లి సుందర్రావు, తోట వీరరామయ్య పటాన్ గౌస్, కారే జోసఫ్, గద్దె రామాంజనేయులు, సింగవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు వ్యాక్సిన్‌తో క్యాన్సర్ నివారణ

విశాలాంధ్ర - చల్లపల్లి : మహిళల్లో వచ్చే క్యాన్సర్‌ను ముందస్తు వ్యాక్సిన్ ద్వారా నివారించ వచ్చని డాక్టర్ అనూష పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని వక్కలగడ్డ కమల నెహ్రూ మహిళా మండలి ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయవాడలోని మిత్ర హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడుతూ మహిళల్లో సంభవించే క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ముందస్తు వాక్సిన్ ద్వారా నివారించవచ్చని తెలిపారు. 26 సంవత్సరాల లోపు వయసు ఉన్న ఆడవారికి వ్యాక్సినేషన్ ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలంటే చదువు ద్వారానే అది సాధ్యమవుతుందని ప్రతి ఆడపిల్లని ఉన్నత చదువులు చదివించే దిశగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఆడవారు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని పేర్కొన్నారు. తొలుత మహిళా సమాఖ్య జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మల్లుపెద్ది రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లూరి ఉమా, ఉప సర్పంచ్ హేమలత, కమలా నెహ్రూ మహిళా మండలి అధ్యక్ష కార్యదర్శులు హనుమానుల రాణీకుమారి,మైనేని కమల, వక్కలగడ్డ పిఏసిఎస్ అధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

అనాధలకు అన్నదాన ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర- అవనిగడ్డ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిరుపేదలు ఆకలితో ఉండకూడదని ఒక భక్తుడు ఆధ్వర్యంలో 150 మందికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పాత ఎడ్లంక బాలకోటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద భక్తులకు 120 భోజనం ప్యాకెట్లను పంపిణీ చేయగా దివిసీమకు కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న గ్రామదేవత లంకమ్మ అమ్మవారి ఆలయం వద్ద 30 మంది వృద్ధులు, వికలాంగులకు అవనిగడ్డ సివారు బందలాయి చెరువుకు చెందిన పర్చూరి మురళి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. గత 6 సంవత్స రాలుగా ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం రోజున అన్నదాన ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

నది స్నానాలకు తరలి వెళ్లిన భక్తులు

విశాలాంధ్ర-కూచి పూడి: మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల నుంచి కూచిపూడి కేంద్రంగా భక్తులుఐలూరు కృష్ణానది స్నానానికి తరలి వెళ్లారు. కృష్ణానది స్నానాలకుఅరకొరగా బస్సులు వేయడంతో వాటి కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి సంభవించింది. మచిలీపట్నం డిపో నుంచి 15 బస్సుల వరకు వేశారు. గతంలో కూచిపూడి నుంచిఐలూరుకుబస్సులు నడిపేవారు. మచిలీపట్నం నిడుమోలు పామర్రు కూచిపూడి ల మీదుగా కృష్ణాపురం, ఐలూరు సర్వీసులు వేసేటప్పటికి విపరీతమైన ఆలస్యం అవటం వలన బస్సులు సకాలంలో రాలేకపోయాయి. దీనికి తోడు అధ్వాన్నంగా ఉన్న రహదారులతో వాహనదారులు బస్సులు సైతం తీవ్ర అవస్థల పాలైనా యి.ఈఏడాది అధికంగా వ్యవసాయ పనులు కూడా పూర్తి అవ్వడంతో భక్తులు ద్విచక్ర వాహనాలపై, ట్రాక్టర్ల పై, ఆటోలలోఐలూరికి వెళ్లారు. ఈ ప్రాంతం నుంచి పదివేల మందికి పైగా తరలి వెళ్లవచ్చునని అంచనాలు చేశారు. బస్సును సకాలంలో రాకపోవడంతో అధిక ధర చెల్లించి అయినా ఆటోలని ఆశ్రయించాల్సిన పరిస్థితి సంభవించింది.

సాంబశివరావుకు సీపీఐ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-గన్నవరం: కారంపూడి సాంబశివరావును సీపీఐ నాయకులు పరామర్శిం చారు. గత నెల రోజుల క్రితం బైకు ప్రమాదంలో దెబ్బలు తగిలి ఆయుష్ ఆసుపత్రిలో చికిత్స చేయంచుకుని ఇంటికి వచ్చిన ఆయనను శుక్రవారం దావాజిగూడెంలో కలసి ఆరోగ్యం క్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ. నాయకులు ముక్కమాలల ఉమామహేశ్వరావు, గన్నవరం పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి,సీపీఐ కార్యవర్గ సభ్యులు కట్టవరపు విజయరావు, చాంగంటిపాటి వెంకటేశ్వరవు, సభ్యులు మన్నెం గోపాలకృష్ణ, చాంగంటిపాటి భవానీప్రసాద్,పరస విజయ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పూజలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విస్సన్నపేటలో శుక్రవారం పలు దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. మండలంలోని కొండపర్వ మల్లయ్యస్వామి గుట్ట వద్ద పెద్దఎత్తున తిరునాళ్లు ప్రారంభమయ్యాయి. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో, గ్రామ ప్రముఖుడు మట్టా వేణుగోపాలరావు ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. టీడీపీ, వైసీపీ ఇన్‌చార్జులు కొలికపూడి శ్రీనివాసరావు, నల్లగట్ల స్వామిదాస్ తమ పార్టీ నేతలతో కలసి తిరునాళ్లకు హాజరై, పూజలు చేశారు. విస్సన్నపేటలోని శివాలయం వద్ద శుక్రవారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించేందుకు దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. సత్తుపల్లి రోడ్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించి, అన్నసమారాధన కార్యక్రమం చేపట్టారు. పెద్దసంఖ్యలో భక్తులు ఎ.కొండూరు రోడ్డులోని ఎన్నెస్పీ కాలువ వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు.

రమేష హాస్పిటల్‌లో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-తిరువూరు: ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు ఆస్టర్ రమేష్ అమరావతి హాస్పిటల్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీఓ కె.మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ గతం కస్తూరి బాయ్ అగ్రికల్చర్ ఏవో. పద్మ, కొల్లిపర విజయ లక్ష్మి, డాక్టర్ కోనేరు. కావ్య, డాక్టర్ మధు కీర్తి, రాయల నాగ చంద్ర కళ, హాస్పిటల్ మహిళ సిబ్బంది పాల్గొన్నారు. నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఎందరో ఉన్నారని, స్త్రీ విద్యావంతురాలైతే కుటుంబం బాగుంటుందని అన్నారు. అన్ని రంగాల్లోనూ మహిళలు విజయాలను సాధిస్తున్నారని పలువురు కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.

ఘనంగా మహాశివరాత్రి

విశాలాంధ్ర-వీరులపాడు: మహా శివరాత్రి సందర్భంగా వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో శ్రీ గిరి శిఖర సోమేశ్వర దేవాలయంలో తెల్లవారు ఝామునుండే శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా భక్తుల కమిటీ గా ఏర్పడి స్వామి వారి తిరునాళ్లను వైభవంగా నిర్వహిస్తారు. అదే విధంగా ఈ యేడు కూడా కొండ మీద విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్ర సమయంలో ఎడ్లతో ప్రభ బండ్లను ఊరేగింపుగా గ్రామ వీధుల్లో తిరగాడాయి.

గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-రెడ్డిగూడెం: మండలంలోని రంగాపురం గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల 10వ తేదీన 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు గురకుల పాఠశాల ప్రిన్సిపాల్ తబిత శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటటలకు మొదటి ఇంటర్ పరీక్ష, మధ్యాహ్నం 2 గంటలకు 4.30 గంటలకు 5వ తరగతి ప్రవేశ పరీక్షలు జరుగుతుందన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరూ తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు ఆధార్‌కార్డు తీసుకురావాల్నారు.

నేడు కొండపల్లికి షర్మిల

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: కొండపల్లిలో పుట్టలమ్మ గట్టు క్యాంపులో రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పాల్గొంటారని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ తెలిపారు. కొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో బొర్రా కిరణ్ మాట్లాడుతూ శనివారం సాయంత్రం పుట్టలమ్మ గట్టు క్యాంపులో జరగనున్న ఇందిరమ్మ అభయ పథకం ద్వారా ప్రతి నెల ప్రతి పేద కుటుంబానికి 5వేల రూపాయలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇచ్చిందని ఈ కార్యక్రమాన్ని మొబైల్ యాప్ ద్వారా రిజిస్టర్ చేయడాన్ని లాంచనంగా ప్రారంభించుటకు కొండపల్లికి విచ్చేయుచున్నారని ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సృష్టికి మూలం స్త్రీ : రామకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సృష్టికి మూలం స్త్రీ అని ఆమె లేకుంటే జననం లేదు, గమనం లేదు. జీవనం లేదు. ఆఖరికి ఈ సృష్టే లేదని డిస్ట్రిక్ట్ 202 గవర్నర్ చిన్నం రామకృష్ణ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్‌టీయస్ వాకర్స్ క్లబ్ అధ్వర్యంలో వృద్ధాశ్రయంలో పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో సేవలను అందిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు, డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంత కుమార్, కార్యదర్శి కొండాయగుంట రాము, కోశాధికారి గుర్రం ఏడు కొండలు, డీ.లక్ష్మీ కుమారి, నాగ మల్లిక, రహేమా, నాగూర్, బీ.వృద్ధాశ్ర మం నిర్వాహకురాలు, దుర్గలను వారి సేవలను కొనియాడారు. ఆశ్రమంలోని వృద్ధులకు కూలింగ్ వాటర్, బాటిల్‌ను బహుకరించారు. వద్దాది కామేశ్వరి స్వర అలాపన శ్రోతలను అలరించాయి. రామకృష్ణరాజారావు, సాయి, పి.రమేష్, మోదు వెంకట, కృష్ణారావు, బత్తిన సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలులో రిమాండ్ ఖైదీ మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): సబ్ జైలులో రిమాండ్ ఖైదీ మృతి చెందాడు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో గురువారం జైలుకు వెళ్లిన ఆటో డ్రైవర్ ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ ఘటన విజయవాడ సబ్‌జైలులో జరిగింది. వివరాల ప్రకారం విజయవాడ కొత్తపేట గొల్లపాలెంగట్టు ప్రాంతానికి చెందిన గంగాధర్ తిలక్(32) ఏసీ మెకానిక్‌గా, ఆటోడ్రైవర్‌గా పని చేస్తుంటాడు. ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పోలీసులకు పట్టుపడ్డాడు. కోర్టు హాజరుపర్చిన పోలీసులు న్యాయస్థానం 7 రోజుల పాటు రిమాండ్ విధించింది. మరోసాటి రోజే సబ్‌జైలులో ఆకస్మికంగా మృతి చెందాడు. వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రగతిశీల ఉద్యమాలతోనే మహిళా సాధికారత: దుర్గాభవాని

విశాలాంధ్ర-విజయవాడ: ప్రగతిశీల ఉద్యమాలతోనే మహిళలు హక్కుల సాధించుకోగలమని, తద్వారా మహిళా సాధికారత సాధ్యమని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని అన్నారు. మహిళా హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక సూర్యారావుపేటలోని వెన్నెల స్కాన్ ,డయాగ్నోస్టిక్స్ సెంటర్ వద్ద వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళా నాయకులతో ఆమె ఇష్టాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వారి అనుభవాలు పంచుకున్నారు. దుర్గాభవాని మాట్లాడుతూ మహిళా హక్కుల ఉద్యమానికి సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, సీనియర్ జర్నలిస్ట్ అమ్మాజీ, స్థానిక మహిళా ఫోరం కార్యదర్శి డి సుజాత, సుధామాధురి, ఏఐటీయూసీ నాయకులు ఆర్.శైలజ, మహిళా సమాఖ్య నాయకులు ఓర్సు భారతి, నక్కా రాజ్యలక్ష్మి, దుర్గాసి రమణమ్మ, డాక్టర్ సీమాకుమారి, వి.సదానందం, అరసం అరుణకుమార్ పాల్గొన్నారు. తొలుత కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ సుజాత మహిళా నాయకుల్ని శాలువాతో సత్కరించారు.

మహిళలకు చీరలు పంపిణీ:

శ్రీ నక్క రాములు కోటేశ్వరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ 57వ డివిజన్ రాజరాజేశ్వరిపేట మహిళా సమాఖ్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా దుర్గాభవాని, నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, సీపీఐ సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు ట్రస్టు సభ్యులు నక్కా రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ తరుపున పేదలకు మిఠాయిలు, చీరలు పంపిణీ చేశారు. డివిజన్ మహిళ కార్యదర్శి పార్వతి అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా నక్క వీరభద్రరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను అరికట్టాలని పూర్తి మద్యపానం నిషేధించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల ఒదర్భంగా పాదయాత్రలో 2024 కల్లా పూర్తి మద్యపానం నిషేధం చేస్తానని ఆ తర్వాతే ఓట్లు అడుగుతానని వాగ్ధానం చేసి జగన్‌మోహన్‌రెడ్డి, మాట తప్పి మడం తిప్పారని విమర్శించారు. నేడు మద్యం ఏరులై పారుతుందని, చాలా కాపురాలు కూలిపోతున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే అనేక రోగాలకు గురవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి జి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత సాధించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహిళా సాధికారత సాధించాలని మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ దుర్గాంబ అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో విజయవాడ కొత్తపేటలోని లెనిన్ భవన్, హనుమాన్‌పేటలోని దాసరి భవన్ వద్ద మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకులు లెనిన్ భవన్ వద్ద కొరగంజి దుర్గాంబ హాజరై జెండాను ఆవిష్కరించారు. మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ దాసరి భవన్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు స్వతంత్రంగా, స్వేచ్ఛగా వారి వారి రంగాలలో, కుటుంబ వ్యవహారాలలో నిర్ణయాలు తీసుకున్నప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు అవుతుందన్నారు, చట్టసభలలో, ఇతర రంగాలలో సమాన హక్కులు కల్పించాలన్నరు, నేడు బాలికలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను వెంటనే చర్యలు తీసుకొని శిక్షించే విధంగా చట్టాలు తీసుకురావాలని, అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు, నేడు మహిళా దినోత్సవ సందర్భంగా కంటి తుడుపు చర్యగా 100 తగ్గిస్తున్నానని చెప్పుకోవటం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇంటి పన్నులతో పాటు చెత్త మీద పన్ను వేసి బారాలు మోపటంతో కుటుంబ వ్యవస్థలకు ముందకు తీసుకెళ్లటం మహిళలకు కత్తి మీద సామిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షు కార్యదర్శులు ఓర్స భారతి, నగర నాయకులు డీ.సీతారావమ్మ, డీ.రమణమ్మ, చింతాడ పార్వతీ, మూలి ఇందిర, బీ.శాంత, నీలపు భాగ్యలక్ష్మీ, బంక ఝన్సీ, ఆర్.ఉమ, కొట్టు విజయలక్ష్మీ, అనసూయ, భువన సుందరి, సుజాత, టీ.మరియమ్మ, బీ.దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి బందోబస్తు పర్యవేక్షించిన సీపీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మహాశివరాత్రి సందర్భంగా కమీషనరేట్ పరిధిలో సీపీ కాంతి రాణా క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లును పర్య వేక్షించారు. ఆయన అధికారు లతో కలిసి నగరంలో పుణ్య స్నానాలు చేసే ప్రదేశాలు దుర్గా ఘాట్, పున్నమి ఘాట్, భవానిఘాట్, పవిత్ర సంగమం మొదలైన ఘాట్లను, క్యూ లైన్లు, శివాలయాల వద్ద క్షేత్రస్థాయిలో చేసిన బందోబస్త్ ఏర్పాట్లను తెల్లవారుజాము నుండి స్వయంగా పర్యవేక్షించి భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునే విధంగా, భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేవిధంగా చూడాలని బందోబస్తులో ఉన్న అధికారులను. సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తగిన సూచనలు చేశారు. ఈ సందర్భం గా కాంతి రాణా మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ నందు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని స్నాన ఘాట్లలో ఎన్‌డీఆర్ఎఫ్ ఎస్‌డీఆర్ఎఫ్ .సిబ్బందిని ఏర్పాటు చేశారని, ఎక్కడా ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ఉండెందుకు సంబంధిత అన్ని శాఖల సమన్వయంతో బందోబస్త్ ఏర్పాట్లను చేశారని తెలిపారు. అందరూ ఆనందోత్సాహాల మధ్య మహా శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు అధిరాజ్ సింగ్‌రాణా, కె.శ్రీనివాసరావు, ఏబీటీఎస్ ఉదయరాణి, కె.చక్రవర్తి, టి.హరికృష్ణ, ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు.

భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ

గత 25 ఏళ్ళుగా భక్తుల సేవలో నూకల మురళి ఫ్రెండ్స్ అసోసియేషన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మహా శివరాత్రి వేడుకలు పురస్కరించుకొని ప్రతి ఏడాది నూకలు మురళి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. సుమారు 25 సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నూకలు మురళి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఈ ఏడాది కూడా విజయవాడలో మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని నూకల మురళీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గ గుడి వద్ద భక్తులకు ఉచిత అన్న ప్రసాదం పంపిణీ చేశారు. కదంబం, చక్కెర పొంగలి, పప్పు పొంగలి, టమోటా బాత్, బూందీ లడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి 37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ శివ సుబ్రమణ్యం, వందనం శ్రీనివాస రావు, నూకల నాగేశ్వర రావు, వక్కలగడ్డ దీపక్ తదితరులు స్వయంగా భక్తులకు ప్రసాదాలు అందజేసి వేలాదిమంది భక్తుల ఆశీస్సులు పొందారు.

నగరంలో పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: దేశంలోని ప్రముఖ పారిశ్రామిక ప్రదర్శనల సంస్థ బెస్ట్ ఎంటర్‌ప్రైజెస్, ఇండోర్ ఇన్ఫో లైన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నగరంలోని ఎస్. ఎస్ కన్వెన్షన్ హాల్ నందు శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ఈ ప్రదర్శనను విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పొట్లూరి భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని పరిశ్రమలలో పని చేసే వారికి తెలుసుకునేందుకు ఇటువంటి ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనేయమని అన్నారు. ఇండోర్ ఇన్ఫో లైన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.కె.అగర్వాల్ మాట్లాడుతూ, విజయవాడ నగరంలో తొలిసారిగా పారిశ్రామిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రదర్శనను నగరంలోని లబ్బీపేట ఎస్.ఎస్. కన్వెన్షన్‌లో ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ ఎక్స్‌పో నందు దేశం నలుమూలల నుండి పరిశ్రమల నిర్వాహకులు తమ ఉత్పత్తులు ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. సుమారు 10 వేల మంది విజిటర్స్ సందర్శిస్తారని తెలిపారు. పారిశ్రామిక ఆటోమిషన్, మిషన్ టూల్స్, బెరింగ్స్, వెల్డింగ్ పరికరాలు, పవర్ టూల్స్, కటింగ్ టూల్స్, సైంటిఫిక్ పరికరాలు, లాబ్ పరికరాలు, ప్రీ ఇంజనీరింగ్ మెటీరియల్స్, తదితర ఉత్పత్తులు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఏస్ఎంఈ ప్రతినిధులు బయన వెంకటరావు, ఎం.రామచంద్రరావు, డి.దుర్గప్రసాద్, జె.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఎ.నరశింహారావు, టి.వి.నాగేశ్వరరావు, కె.రామకృష్ణ, పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి: ఎస్పీ

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్: మహిళలు నేడు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థానంలో ఉంటున్నారని, మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.జి.వి. సరిత అన్నారు. బృందావన్ కాలనీలోని ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సెమినార్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సరిత మాట్లాడుతూ, మహిళలు నేడు ఎంతోమంది వారు ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానంలో ఉన్నారని ఇది మహిళల విజయం అన్నారు. ఒకప్పుడు మహిళలు కేవలం ఇంటికి లేదా వారు తమ పరిధి వరకే ఉండేవారని కానీ.. నేడు వారి లక్ష్యం కోసం ఎంతటి కృషి అయినా చేస్తున్నారని తెలిసారు. మహిళలు ప్రతి రోజూ వారి పనుల్లో పడి వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారని అలా కాకుండా కుటుంబాన్ని చక్కగా చూడటంతో పాటు వారి ఆరోగ్యం కూడా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఎఫ్‌ట్రానిక్స్ సంస్థలో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే మహిళలకు ఉపాధి అవకాశాలివ్వడంతో పాటు ఉన్నత సంస్థల్లో అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొంటూ ఈ సందర్భంగా ఎఫ్‌ట్రానిక్స్ సంస్థను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ మాట్లాడుతూ, మహిళలు తలచుకుంటే ఏదైనా చేయగలరని అందుకు ఉదాహరణే తమ సంస్థలో ఎక్కువ మంది మహిళలకు స్థానం కల్పించామన్నారు. వారంతా సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్‌ట్రానిక్స్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ డి.ప్రశాంతి, పలువురు ఉద్యోగులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరవు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి బంక ఝన్సీ అన్నారు. శుక్రవారం విజయవాడ కొత్తపేటలోని 53, 37వ డివిజన్‌లో పార్టీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కొట్టు రమణారావు పర్యవేక్షణలో జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యాచారాల్ని వైసీపీ ప్రభుత్వం అరికట్టలేని పరిస్థితిలో ఉందన్నారు. ఒక్క నిత్యవసర వస్తువులు పెరుగుతూ మధ్య తరగతి కుటుంబాల మీద పెనుభారంగా మారుతున్నాయన్నారు. దశల వారీగా మద్యం ఎత్తివేస్తానని హామీ ఇచ్చి విచ్చలవిడిగా ప్రభుత్వం ఆధ్వర్యంలోన మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని అన్నారు. మద్యం కుటుంబాల్లో చిచ్చుపెడుతోందన్నారు. వీటిని అరికట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొట్టు విజయలక్ష్మీ, ఎం.సుజాత, పొట్లూరి నరసయమ్మ, ఆర్.లక్ష్మీ, డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జీలు తదితరులు పాల్గొన్నారు.

మిక్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కంచికచర్ల: మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ మహిళా సాధికారక విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి వి.లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ లందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాలలో మహిళలకు సమానమైన పాత్ర ఉందని, గృహహింస చట్టం,సి ఆర్‌టిసి యాక్ట్ మొదలగునవి మహిళలు గౌరవంగా నివసించడానికి చట్టంలో పొందుపరిచారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ మాట్లాడుతూ కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమని తెలిపారు. కళాశాల నిర్వహించిన ఆత్మరక్షణ శిక్షణ తరగతుల విద్యార్థులకు ముఖ్య అతిథి, ప్రిన్సిపల్ ప్రశంసా పత్రాలు బహుకరించారు. మహిళల న్యాయపరమైన హక్కుల అవగాహన సదస్సు కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళల న్యాయపరమైన హక్కుల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా న్యాయవాది కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల కు ర్యాగింగ్ చట్టం,ర్యాగింగ్ తీవ్రతను బట్టి చట్టంలో ఉన్న పలు శిక్షల గురించి ఆయన వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వంశీ కిరణ్ మాట్లాడుతూ మహిళల హక్కులు సోదాహరణలతో వరుస క్రమంలో వివరించుట వలన విద్యార్థులు తేలికగా అర్థం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. మహిళా సిబ్బంది, పలువురు విద్యార్థులు నాగేశ్వరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు మహిళలకు సన్మానం

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం మహిళా నాయకురాళ్లను నెట్టెం శ్రీ రఘురామ్ , శ్రీరాం రాజగోపాల్ తాతయ్య లు శుక్రవారం రఘురామ్ నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్లతో కలిసి కేక్ కట్ చేసి మహిళా మూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలకు మాన ప్రాణ రక్షణ కల్పించినప్పుడే నిజమైన సాధికారత

సీహెచ్ దుర్గాకోటేశ్వరరావు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: సామాజిక సాంఘిక ఆర్థిక రాజకీయ తదితర రంగాలలోనూ విద్య ఉద్యోగ ఉపాధి తదితర సౌకర్యాల కల్పనలోనూ పురుషులతో పాటు సమభాగం సమభావంతో పాటు మానప్రాణాలకు ఆత్మ గౌరవాలకు రక్షణ కల్పించినప్పుడే మహిళలకు నిజమైన సాధికారత ఏర్పడుతుందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ దుర్గ కోటేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గా కోటేశ్వరరావు మాట్లాడుతూ అనాదిగా ఆడవాళ్లు మగజాతి ఆధిపత్యం కింద ఏ విధంగా నలిగిపోతున్నారో ఈ వివక్షతలకు వ్యతిరేకంగా మహిళలు నడిపిస్తున్న వీరోచిత పోరాటాలను సాధించిన విజయాలను వివరించారు. ఎన్నికలు వచ్చినప్పుడు మహిళా సాధికారతను తెస్తామని కల్లబొల్లి మాటలు ప్రచారంలో చెప్పడం మినహా ఆ దిశగా నిర్ణయాలు జరగడంలేదని అన్నారు. ఆర్థికంగా సామాజికంగా సాంఘికంగా రాజకీయంగా అణగద్రొక్కుతూనే ఉన్నారని రిజర్వేషన్ కల్పిస్తున్నామంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు పురుషులతో సమానంగా అన్ని హక్కులు సాధించుకునే దిశలో మహిళా లోకం నడుంబిగించి ఉద్యమించాలని మహిళలకు పిలుపునిచ్చారు స్థానిక మహిళా సమాఖ్య నాయకురాలు మల్లేశ్వరి సాంబమ్మ ఆదిమ్మ ఏసమ్మ జమలమ్మ కోటేశ్వరమ్మ బుజ్జి నరసమ్మ మరియమ్మ కుమారి వాణి శివమ్మ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

బహిరంగ ప్రకటన

(ఇన్ సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసి కోడ్. 2016లోని సెక్షన్ 102 క్రింద)

మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ - కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు-శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ W/o. శ్రీ వెంకట సుబ్బారావు గారిపై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు నెం. CP(IB)/331/95/HDB/2022 నందు 4 మార్చి 2024 తేదీన ఆర్డర్స్ జారీచేయడమైనది.

సంబంధిత వివరములు

1.	కార్పోరేట్ రుణగ్రహీత అనగా మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారు పేర్లు	శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ W/o. శ్రీ వెంకట సుబ్బారావు
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	డోర్ నెం. 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్-522124.
3.	వ్యక్తిగత హామీదారుకు సంబంధించి దివాలా ప్రారంభ తేది.	04-03-2024
4.	NCLT వెబ్‌సైట్‌లో ఆర్డరు అప్‌లోడ్ చేయబడింది	06-03-2024
5.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	కృష్ణమోహన్ గోళ్ళమూడి, రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161 2018-19/11952
6.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఎఫ్.ఎఫ్-26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : iirp.pg2cd@gmail.com
7.	క్లయిమ్‌లు సమర్పణకు చివరి తేది.	30-03-2024

శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ యొక్క రుణదాతలు తమ క్లెయిమ్‌లను రుజువులతో సహా 30 మార్చి 2024న లేదా అంతకు ముందుగాని వరుస నెం.6లో ఇచ్చిన చిరునామాలోని రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. రుణదాత ఎలక్ట్రానిక్ లేదా రిజిష్టర్డ్ పోస్టు లేదా స్పీడు పోస్టు లేదా కొరియర్ ద్వారా తమ క్లయిమ్‌లను సమర్పించవచ్చు.

క్లెయిమ్ (ఫారం-బి) IBBI వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లింక్ http://ibbi.gov.in/downloads/forms under Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Personal Guarantors to Corporate Debtors) Regulations 2019. క్లయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు మరియు జైలు శిక్ష విధించబడుతుంది.

తేది. : 09-03-2024 సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి,
ప్రదేశం : హైదరాబాద్ రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161/2018-19/11952

బహిరంగ ప్రకటన

(ఇన్ సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసి కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)

మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ - కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు-శ్రీ నన్నపనేని అన్నారావు రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు శ్రీ నన్నపనేని అన్నారావు S/o.శ్రీ వెంకట సుబ్బారావు గారిపై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు నెం. CP(IB)/337/95/HDB/2022 నందు 4 మార్చి 2024 తేదీన ఆర్డర్స్ జారీచేయడమైనది.

సంబంధిత వివరములు

1.	కార్పోరేట్ రుణగ్రహీత అనగా మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారు పేర్లు	శ్రీ నన్నపనేని అన్నారావు S/o.శ్రీ వెంకట సుబ్బారావు
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	డోర్ నెం. 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్-522124.
3.	వ్యక్తిగత హామీదారుకు సంబంధించి దివాలా ప్రారంభ తేది.	04-03-2024
4.	NCLT వెబ్‌సైట్‌లో ఆర్డరు అప్‌లోడ్ చేయబడింది	07-03-2024
5.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	కృష్ణమోహన్ గోళ్ళమూడి, రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161 2018-19/11952
6.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఎఫ్.ఎఫ్-26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : iirp.pg2cd@gmail.com
7.	క్లయిమ్‌లు సమర్పణకు చివరి తేది.	30-03-2024

శ్రీ నన్నపనేని అన్నారావు యొక్క రుణదాతలు తమ క్లెయిమ్‌లను రుజువులతో సహా 30 మార్చి 2024న లేదా అంతకు ముందుగాని వరుస నెం.6లో ఇచ్చిన చిరునామాలోని రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. రుణదాత ఎలక్ట్రానిక్ లేదా రిజిష్టర్డ్ పోస్టు లేదా స్పీడు పోస్టు లేదా కొరియర్ ద్వారా తమ క్లయిమ్‌లను సమర్పించవచ్చు.

క్లెయిమ్ (ఫారం-బి) IBBI వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లింక్ http://ibbi.gov.in/downloads/forms under Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Personal Guarantors to Corporate Debtors) Regulations 2019. క్లయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు మరియు జైలు శిక్ష విధించబడుతుంది.

తేది. : 09-03-2024 సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి,
ప్రదేశం : హైదరాబాద్ రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161/2018-19/11952

బహిరంగ ప్రకటన

(ఇన్ సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసి కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)

మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ - కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు-శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి W/o.శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి గారిపై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు నెం. CP(IB)/329/95/HDB/2022 నందు 4 మార్చి 2024 తేదీన ఆర్డర్స్ జారీచేయడమైనది.

సంబంధిత వివరములు

1.	కార్పోరేట్ రుణగ్రహీత అనగా మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారు పేర్లు	శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి W/o.శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	డోర్ నెం. 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్-522124.
3.	వ్యక్తిగత హామీదారుకు సంబంధించి దివాలా ప్రారంభ తేది.	04-03-2024
4.	NCLT వెబ్‌సైట్‌లో ఆర్డరు అప్‌లోడ్ చేయబడింది	06-03-2024
5.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	కృష్ణమోహన్ గోళ్ళమూడి, రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161 2018-19/11952
6.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఎఫ్.ఎఫ్-26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : iirp.pg2cd@gmail.com
7.	క్లయిమ్‌లు సమర్పణకు చివరి తేది.	30-03-2024

శ్రీమతి నన్నపనేని లీలా కమల కుమారి యొక్క రుణదాతలు తమ క్లెయిమ్‌లను రుజువులతో సహా 30 మార్చి 2024న లేదా అంతకు ముందుగాని వరుస నెం.6లో ఇచ్చిన చిరునామాలోని రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. రుణదాత ఎలక్ట్రానిక్ లేదా రిజిష్టర్డ్ పోస్టు లేదా స్పీడు పోస్టు లేదా కొరియర్ ద్వారా తమ క్లయిమ్‌లను సమర్పించవచ్చు.

క్లెయిమ్ (ఫారం-బి) IBBI వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లింక్ http://ibbi.gov.in/downloads/forms under Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Personal Guarantors to Corporate Debtors) Regulations 2019. క్లయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు మరియు జైలు శిక్ష విధించబడుతుంది.

తేది. : 09-03-2024 సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి,
ప్రదేశం : హైదరాబాద్ రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161/2018-19/11952

బహిరంగ ప్రకటన

(ఇన్ సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసి కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)

మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ - కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు-శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్ కార్పోరేట్ రుణగ్రహీతకు వ్యక్తిగత హామీదారు శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి S/o.శ్రీ వెంకట సుబ్బారావు గారిపై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు నెం. CP(IB)/333/95/HDB/2022 నందు 4 మార్చి 2024 తేదీన ఆర్డర్స్ జారీచేయడమైనది.

సంబంధిత వివరములు

1.	కార్పోరేట్ రుణగ్రహీత అనగా మెసర్స్ ప్రిస్మాక్ బయోటెక్నిక్స్ లిమిటెడ్‌కు వ్యక్తిగత హామీదారు పేర్లు	శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి S/o.శ్రీ వెంకట సుబ్బారావు
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	డోర్ నెం. 9-1-12, వినాయక వీధి, నిడుబ్రోలు, పొన్నూరు (మండలం), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్ కోడ్-522124.
3.	వ్యక్తిగత హామీదారుకు సంబంధించి దివాలా ప్రారంభ తేది.	04-03-2024
4.	NCLT వెబ్‌సైట్‌లో ఆర్డరు అప్‌లోడ్ చేయబడింది	06-03-2024
5.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	కృష్ణమోహన్ గోళ్ళమూడి, రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161 2018-19/11952
6.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఎఫ్.ఎఫ్-26, రాఘవరత్న టవర్స్, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : iirp.pg2cd@gmail.com
7.	క్లయిమ్‌లు సమర్పణకు చివరి తేది.	30-03-2024

శ్రీ నన్నపనేని అంకప్ప చౌదరి యొక్క రుణదాతలు తమ క్లెయిమ్‌లను రుజువులతో సహా 30 మార్చి 2024న లేదా అంతకు ముందుగాని వరుస నెం.6లో ఇచ్చిన చిరునామాలోని రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. రుణదాత ఎలక్ట్రానిక్ లేదా రిజిష్టర్డ్ పోస్టు లేదా స్పీడు పోస్టు లేదా కొరియర్ ద్వారా తమ క్లయిమ్‌లను సమర్పించవచ్చు.

క్లెయిమ్ (ఫారం-బి) IBBI వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లింక్ http://ibbi.gov.in/downloads/forms under Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Personal Guarantors to Corporate Debtors) Regulations 2019. క్లయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు మరియు జైలు శిక్ష విధించబడుతుంది.

తేది. : 09-03-2024 సం/- కృష్ణమోహన్ గోళ్ళమూడి,
ప్రదేశం : హైదరాబాద్ రిజిష్టర్డు నెం.IBBI/IPA-003/IP-N000161/2018-19/11952

రియల్‌మీ 12సిరీస్ 5జీ విడుదల

విశాలాంధ్ర - విజయవాడ : భారతదేశపు అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ సర్వీస్ ప్రొవైడర్ రియల్‌మీ తాజాగా రియల్‌మీ 12 సిరీస్ 5జీని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రియల్‌మీ 12 సిరీస్ 5జీ ప్రస్తుతానికి రియల్‌మీ 12జీ 5జీ, రియల్‌మీ 12 5జీ అనే రెండు అద్భుతమైన స్మార్ట్‌ఫోన్‌లను పరిచయం చేసింది. ఇది దాని పునరుద్ధరించిన వ్యూహం అయిన 'మేక్ ఇట్ రియల్', యువ వినియోగదారులతో ప్రతిధ్వనించే రిఫ్రెష్ బ్రాండ్ గుర్తింపుతో ప్రతిబింభిస్తుంది.ఫ్లష్ అనుభవాన్ని ఆఫర్ చేస్తూ మధ్య రేంజ్ ప్రామాణిక స్మార్ట్‌ఫోన్స్‌ని ఆఫర్ చేస్తుంది. రియల్‌మీ 12జీ 5జీ అనేది ఒక స్టాండ్ ఔట్ స్మార్ట్‌ఫోన్. ఇది విభాగంలో మొదట ఉన్న 50 ఎంపీ సోనీ ఎల్‌వైటీ-600 ముఖ్యమైన కెమెరాతో ఆప్టికల్ ఇమేజ్ స్టేబులైజేషన్, 2 ఇంతల ఇన్ సెన్సార్ జూమ్‌ని, సినిమేటిక్ 2 ఎక్స్ పోర్ట్రెయిట్ మోడ్‌ని, డీఎస్ఎల్ఆర్ లాంటి పోర్ట్రెయిట్స్‌ని ఇది సరైన రీతిలో తీస్తుంది. రియల్‌మీ 12జీ 5జీ పయనీర్ గ్రీన్, నావిగేటర్ బీజ్ రంగుల్లో అందుబాటులో ఉంది. ఇది 8జీబీ జీ128జీబీ ఫోన్ ధర రూ.20999, 8జీబీ జీ256జీబీ ధర రూ.21999 రెండు స్టోరేజ్ రకాలలో అందుబాటులో ఉంటుంది.

'ఐసాకి బస్‌నా చలేగా' ప్రచారం

విశాలాంధ్ర - విజయవాడ : సాటిలేని మామిడి అనుభవం అందించటంతో పాటుగా వినియోగదారులను ఆకర్షించే ప్రయత్నంలో స్లైస్ తమ నూతన బ్రాండ్ అంబాసిడర్ లేడీ సూపర్‌స్టార్, నయనతారతో తమ మొట్టమొదటి ప్రచారాన్ని శుక్రవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా పెప్సికో ఇండియా స్లైస్, ట్రోపికానా అసోసియేట్ డైరెక్టర్ అనూజ్ గోయల్ మాట్లాడుతూ ఈ వేసవి ప్రచారం, 'రస్ ఐసా కి బస్ నా చలేగా' స్లైస్ నూతన టీవీసీ రూపొందించిందన్నారు. ఆకట్టుకునే ఈ టీవీసీ ద్వారా, ఇది స్లైస్‌ను వదులుకోలేని ఆకర్షణను నొక్కి చెబుతుందన్నారు. ప్రామాణికమైన మామిడి రుచుల అనుభవంతో సమానమైన దాని సారూప్యతను వెల్లడిస్తుందన్నారు. ఈ ప్రచారంతో, ఈ బ్రాండ్ మార్కెట్‌లలో నయనతార విస్తృత ఆకర్షణను ఉపయోగించుకోవడం ద్వారా దక్షిణ భారతదేశంలోని వినియోగదారులతో దాని అనుబంధాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. దక్షిణాదిలో తమ మార్కెట్ కార్యకలాపాలను విస్తరించే లక్ష్యంతో ఈ టీవీసీ తీసుకువచ్చామని చెప్పారు.

స్వామివారి సేవలో మహిళా అర్చకులు

విశాలాంధ్ర - ఘంటసాల : మండల కేంద్రమైన ఘంటసాలలో వేంచేసి ఉన్న అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి దేవాలయంలో మహిళా అర్చకులు స్వామివార్లకు సేవ చేయటం దేవుడిచ్చిన దన్యత అని జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశ్వేశ్వరస్వామి వారి దేవాలయంలో స్వామివార్లకు 43 సంవత్సరాలుగా పూజలు నిర్వహిస్తున్న ఘంటసాల విజయలక్ష్మి, ఆమె సోదరి ఘంటసాల మాధవీలతలను గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గ్రామస్థులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గొర్రెపాటి వెంకట రామకృష్ణ మాట్లాడుతూ గాయక ఘంటసాల వెంకటేశ్వరరావు కుటుంబీకులైన వీరిరువురు స్వామివారి సేవలో తరించటం అదృష్టమని తెలిపారు. మహిళా అర్చకులుగా 43 సంవత్సరాలుగా స్వామివారి నిత్య పూజలు, అభిషేకాలు చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న వారికి గ్రామస్థులు సన్మానించటం గొప్ప విషయ మని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి.సత్యవర్తన, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత: ఏఈ

విశాలాంధ్ర - పెదపారుపూడి : మండలంలో విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల నిమిత్తం మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా శనివారం నిలిపివేయబడుతున్నదని గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

టాటా ప్లే హర్ ఘర్ స్టార్టప్‌లో కిరణ్ మజుందార్ షా

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్) : టాటా ప్లే భాగస్వామ్యం, ఎఫ్‌టీసీ ట్యాలెంట్‌తో కలిసి సునీల్ శెట్టి అందిస్తున్న విలువ ఆధారిత కార్యక్రమం హర్ ఘర్ స్టార్టప్. భారతదేశం వ్యాప్తంగా అగ్రగామి వ్యాపార ప్రముఖుల నుంచి, తమ వెంచర్లను వృద్ధి చేసుకుంటూ, విస్తరించుకునేందుకు, వారికి విలువైన సూచనలను, మార్గదర్శకాలను అందిస్తుంది. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, బెంగుళూరు బయోటెక్నాలజీ కంపెనీ బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు కిరణ్ మజుందార్ షాతో హర్ ఘర్ స్టార్టప్ ఒక ప్రత్యేక ఎపిసోడ్‌ను అందిస్తోంది. నిఖిల్ కామత్ వ్యాఖ్యాతగా, ఈ వ్యాపార దిగ్గజం, తాను వ్యాపారం ప్రారంభించిన మొదటి రోజులు, కంపెనీని నిర్మించేటప్పుడు ఆమె ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి మాట్లాడారు. తన వ్యాపార ప్రయాణం ఎలా ప్రారంభమైందో కిరణ్ మజుందార్ షా వివరిస్తూ, "నేను బయోకాన్ ప్రారంభించినప్పుడు నాకు 25 ఏళ్లు. అది నా జీవితంలో మరొక దశ. నేను బయోకాన్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, అనంతరం కొన్నిసార్లు ఆ విషయాన్ని గుర్తు చేసుకున్నప్పుడు అది మొండి ధైర్యం అనిపించింది" అని చెప్పుకొచ్చారు. టాటా ప్లేలో ప్రత్యేకంగా హర్ ఘర్ స్టార్టప్‌లో మాత్రమే ప్రసారం అయ్యే ఈ మహిళా దినోత్సవ ఎపిసోడ్‌ను మిస్ కావద్దు.

కలిసి వెళదాం, కలిసి ఎదుగుదాం

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్) : ప్రముఖ బిస్కెట్ బ్రాండ్‌లలో ఒకటైన బ్రిటానియా మేరీ గోల్డ్, మహిళా వ్యాపారవేత్తల కోసం ప్రత్యేకమైన డిజిటల్ ఎకోసిస్టమ్ అయిన హర్ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ హర్ స్టోర్‌ను భారతదేశంలోని మహిళా వ్యాపారవేత్తలందరికీ వారి ప్రయాణంలో నిరంతర మద్దతును అందించే ఒక వేదికగా రూపొందించారు. కలిసి వెళదాం, కలిసి ఎదుగుదాం (సాథ్ జుడో, సాథ్ ఉడో) అనే ట్యాగ్‌లైన్‌తో మహిళా పారిశ్రామికవేత్తలు ఐక్యంగా నిలబడి, ఒకరినొకరు సహకరించుకునేలా దీన్ని ఏర్పాటు చేశారు. మరింత ఎక్కువగా ఉండగలిగేలా సహాయక డిజిటల్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి బ్రాండ్ తన నిబద్ధత సారాంశాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

మాల్ ఆఫ్ ఆసియాలో సామ్‌సంగ్ రెండో ప్రీమియం ఎక్స్ పీరియన్స్ స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ సామ్‌సంగ్, బెంగళూరులోని మాల్ ఆఫ్ ఆసియాలో మరో కొత్త ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ప్రారంభించింది. విక్రయాలు, సేవల కోసం వన్-స్టాప్ షాప్‌గా రూపొందించబడిన ఈ స్టోర్ వినియోగదారులకు ఆకర్షణీయమైన అనుభవాలను అందిస్తుంది. దీనితో అనుసంధానించబడిన కనెక్టెడ్ డివైజ్ ఎకోసిస్టమ్, సామ్‌సంగ్ స్మార్ట్ థింగ్స్, ఆయా ఉత్పాదనల ప్రదర్శనతో పాటు వివిధ రకాల ఆకర్షణీయమైన కార్యకలాపాలను కూడా అందిస్తుంది. కొత్త ప్రీమియం ఎక్స్ పీరియన్స్ స్టోర్, మాల్ ఆఫ్ ఆసియా 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో బెంగళూరు ఉత్తర ప్రాంతాలలోని కస్టమర్‌ల అవసరాలకు అనుగుణంగా సామ్‌సంగ్ ఉత్పత్తులు, సేవల సమగ్ర శ్రేణిని అందిస్తోంది.

రాజధాని మహిళా రైతుల నిరసన

విశాలాంధ్ర-తుళ్ళూరు: రాజధాని మహిళా రైతులు నిరసన తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో మహిళా రైతులు చేతులకు సంకెళ్ళ మాదిరిగా నల్లటి వస్త్రాలను కట్టుకొని మోకాళ్ళపై కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ రైతులు, మహి ళలు, రైతు కూలీలు చేస్తున్న దీక్షలు శుక్రవారం కూడా కొనసాగాయి. తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరం, వెంకటపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించారు.

'కలలకు రెక్కలు' పథకం ప్రారంభిస్తాం

టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : జూన్‌లో ఏర్పాటు కాబోతున్న తెదేపా, జనసేన ప్రభుత్వంలో ఆడపిల్లలు భవిష్యత్తు కోసం కలలకు రెక్కలు అనే పథకాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట నియోజకవర్గ తెదేపా అభ్యర్థి శ్రీరామ్ తాతయ్య తెలిపారు. పట్టణంలోని నెట్టెం రఘురామ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మరో కీలక పథకానికి ముందడుగు వేసినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని వచ్చారు. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. రాష్ట్రంలోని ఏ ఆడబిడ్డ కూడా ఆర్థిక పరిస్థితుల కారణంగా తమ కలలతో రాజీ పడకుండా వారి లక్ష్యాలను చేరుకునే దిశగా ఈ పథకం అడుగులు వేయిస్తుంది అన్నారు.

ఈ పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంక్ లోన్ కు తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత (హామీ) వహిస్తుందన్నారు. ఈ పథకం కింద కోర్సుల కోసం మహిళలు తీసుకునే మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఏ తెలుగింటి ఆడబిడ్డ కూడా నిధుల కొరత కారణంగా తమ కలలతో రాజీ పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ పథకం అర్హత ఉన్న మహిళలం దరూ దేశంలో ఎక్కడైనా తమకు నచ్చిన ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసించవచ్చు అన్నారు. ప్రక్రియ లోన్ ను ఎంచుకున్న విద్యార్థికి టీడీపీ-జేఎస్‌పీ ప్రభుత్వం రుణ హామీదారుగా నిలుస్తుందన్నారు. కోర్సును అభ్యసించే వరకు వడ్డీని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. మహిళలు వెబ్‌సైట్ లో రిజిస్టర్ చేసుకోవచ్చు. రిజిస్టర్ చేసుకున్న వారు సర్టిఫికేట్ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మనబోయిన రాణి, కన్నెబోయిన రామలక్ష్మి, షేక్ సిరాజూన్, గద్దె రాజ్యలక్ష్మి, నాయిని రజిని, గుగులోతు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మహిళా మూర్తులకు సత్కారం

విశాలాంధ్ర - విజయవాడ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బందరు లాకులు సమీపంలో ఉన్న సంఘం కార్యాలయం నందు మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. మహిళా కార్యదర్శి నాదెళ్ల సుమతీ దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న మహిళా పెద్దలు కాజా రత్నకుమారి, యశోద, కడియాల శాంతి, బొప్పన నాగ శిరోమణి, సుమతి దేవిలను సత్కరించారు. సీనియర్ సిటిజన్స్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రధానంగా మహిళలు సనాతన, మనువాద సంప్రదాయం నుండి బయటపడాలని, చరిత్రకు ,పురాణాలు కావ్యాలు ఎప్పటికీ పోలిక ఉండదన్నారు. అనేక పోరాటాలు ద్వారా మహిళా హక్కులు వచ్చాయని వివరించారు. సుమతి దేవీ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో ఉన్న సమస్యలు అధిగమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు బాబురావు, డి.సాంబ శివరావు, పి.రాము , కొల్లిపర రాంమోహన్ రావు, చెరుకూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో శైవక్షేత్రాలు కిటకిట..

విశాలాంధ్ర- నందిగామ: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నందిగామ మండలంలోని పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి, దక్షిణ కాశీగా పేరుగాంచిన నందిగామ మండలం దామలూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి వారి మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉభయ తెలుగు రాష్ట్రాల లోని పలు ప్రాంతాల నుండి భక్తులు వాహనాలలో కూడలికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు, ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్ ఆలయ కమిటీ చైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు ల పర్యవేక్షణలో కూడలి సంగమం వద్ద తొట్టి జల్లు స్నానాలు తో పాటు సంగమ ప్రాంతంలోతెల్లవారుజాము నుండి భక్తుల పుణ్యస్నానాలు ఆచరించి ఆలయం వద్ద క్యూలైన్లో బారులు తీరి శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు, ఆలయ అర్చకులు దాములూరు శ్రీనివాస్ శర్మ సంగమేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకా లు బిల్వ పత్ర, పుష్ప అర్చనలు మూల మంత్ర హెూమాధి క్రతులు నిర్వహించారు, కూడలి సంఘము వద్ద పితృదేవతలకు పెండ ప్రదానం,దేవర్లకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.సంగమేశ్వర స్వామి వారిని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్,జయ పేట శాసనసభ్యులు సామినేని ఉదయ భాను పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు,వచ్చిన భక్తులకు వాసవి క్లబ్ సభ్యులు, మంచినీరు మజ్జిగ పంపిణీ చేశారు, వీరుల పాడు మండలం పల్లంపల్లి గ్రామానికి చెందిన కోయ రమేష్ ఆలయ పరిసరాల్లో మజ్జిగ మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు దాహార్తిని తీర్చారు,వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ ఆలయ కమిటీ సభ్యులు చేశారు,అంబారుపేట పల్లగిరి గట్టు నందిగామ మునేటి తీరాన గల ఓంకారేశ్వర స్వామి,శ్రీ విజ్ఞాన నందీశ్వర స్వామి,రాఘవాపురం మునేటి తీరాన గల కోటరాయి గుట్టపై శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయాల్లో అర్చక స్వాములు యనమదల రాజేష్ శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకాలు పుష్పార్చన పూజలు వైదిక సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు.

ఎన్టీఆర్ జిల్లా.. నందిగామ మండల కూడలిలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న మహాశివరాత్రి తిరునాళ్ళు మహెూత్సవ కార్యక్రమాలు సందర్భంగా విచ్చేయుచున్న భక్తులకు దేవస్థానం వారు, మరియు దాతల సమష్టి సహకారాలతో ఈ రోజు ఉదయం 11 గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.

ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంను కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ శ్రీ కొమ్మినేని రవిశంకర్,నందిగామ సీఐ హనీష్ మరియు దేవస్థానం ఛైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెరుకూరి రమేష్,కొలకలూరి వెంకటేశ్వర రావు,దేవినేని రామారావు మరియు భక్తులు పాల్గొన్నారు .

హరినామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

విశాలాంధ్ర- కంచికచర్ల: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కంచికచర్ల పరిసర ప్రాంతాల్లోని శైవ క్షేత్రాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తటం ప్రారంభించారు. కంచికచర్లలోని శ్రీ అన్నపూర్ణ సహిత శివాలయం,శ్రీ శివసాయి క్షేత్రంతోపాటు మండలంలోని గొట్టుముక్కల, పరిటాల, కీసర, మొగులూరు తదితర గ్రామాల లోని శివాలయాలలో భక్తులు ప్రాతః కాలంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక పూజలు,అభిషేకాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివాలయాలన్ని శివనామ స్మరణతో మారు మ్రోగాయి. కంచికచర్ల సమీపంలోని చెవిటికల్లు వద్ద కృష్ణా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. చెవిటికల్లు నుండి కృష్ణానది మీదుగా అమరావతికి దగ్గర దారి కావడంతో,ఈ ప్రాంతం నుండే కాక తెలంగాణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు ఈ మార్గం గుండా అమరావతిలో అమరలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. శివరాత్రి సందర్భంగా పలు ఆలయాలలో అన్న సమారాధన కార్యక్రమా లు ఘనంగా జరిగాయి. భక్తుల రాకకు తగ్గట్లుగా నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణాన్ని జరిపేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

రైతుల్ని నయవంచనకు గురిచేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల రైలుపేటలోని టర్మరిక్ అసోసియేషన్ హాలులో శుక్రవారం నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా తమ పార్టీకి సంబం ధించిన మేనిఫెస్టోను విడుదల చేసి, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జలీల్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత అధికార ప్రభుత్వం రైతులను నయవంచనకు గురిచేస్తుందన్నారు. పసుపు రైతులు అనేక కష్ట నష్టాలు చవిచూస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని పేర్కొన్నారు. బకింగ్ హోమ్ కాలువ గట్టు బాగు చేసిన దాఖలాలు ఇప్పటివరకు లేవన్నారు. మంగళ గిరి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తకు రాజకీయ విజ్ఞానం శూన్యమని ప్రజలు సాధకబాదులు ఆమెకు తెలియవన్నారు. వైసీపీ ఒక సామాజిక వర్గానికి నియోజకవర్గంలో టిక్కెట్ కేటాయించి మిగిలిన వర్గాలకు విస్మరిస్తుందన్నారు. తాను నియోజకవర్గంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తు న్నానని, తమ గుర్తుగా బకెట్ కేటాయించడం జరిగిందని, ప్రజలు తన అభ్యర్థి త్వాన్ని బలపరిచి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ సైదా, ఎస్సీ అధ్యక్షులు గుర్రం రామారావు, ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు సయ్యద్ ఖమురున్నిసా, మైనార్టీ అధ్యక్షురాలు రిజ్వానా, ఉపాధ్యక్షులు మస్తాన్, సభ్యులు రఫీ, భాష, జానీ బేగం పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి: వీరయ్య

విశాలాంధ్ర-గన్నవరం: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య అన్నారు. శుక్రవారం గన్నవరం రాయ్ నగర్ కళ్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళదినోత్సవం ఉప అధ్యక్షులు రాచేటి మురళి ఆధ్వర్యంలోజరిగిన సభకు ముఖ్యాతిగా దండు వీరయ్య మాట్లాడుతు మహిళలు ఆర్థికంగా ఎదిగినపుడు ఆ కుటంభం అభిరుద్ధి చెందుతుందన్నారు.జడ్పిటిసి ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ రాజకీయాలలో మహిళలను ప్రోత్సహిస్తున్న సీ యం మోహన్ రెడ్డి అన్నారు. వివిధ రంగాలలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళకు సన్మానించారు.ఈ కార్యక్రమలో ఉంగుటూరు యంపీపీ వడ్లమూడి సరోజిని,మార్కెట్ యార్డ్ చెర్మాన్ తోట కరుణ,బాపులపాడు జడ్పిటిసి కోమరవల్లి గంగభావాని,సీడీపీఓ వెంకట లక్ష్మి, గన్నవారాం సర్పంచి నీడమర్తి సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు : తాము అవినీతికి పాల్పడలేదని, తమ అవినీతిని నిరూపిస్తే తాను, తన తండ్రి తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా రాజకీయ సన్యాసం తీసుకుంటామని చెప్పిన మాటకు వైసీపీ తూర్పు ఇన్‌చార్జ్ నూరి ఫాతిమా కట్టుబడి ఉండాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ అవినీతిపై నూరి ఫాతిమా మాట్లా డటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే అంజుమన్ స్కూల్‌లో ఫీజులు వసూలు చేయకుండా చదువు చెప్పించాలని, అంజుమన్ సంస్థ ద్వారా ముస్లిం నిరుపేద పిల్లలకు వివాహాలు జరిపించాలని, అంజుమన్ స్కూల్‌ను ప్రభుత్వ పాఠశాలగా గుర్తింపు తీసుకురావాలని, లాల్‌జాన్ షాదీఖానా, అంజుమన్ షాదీఖానాను ముస్లిం పేద ప్రజలకు ఉచితంగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరిఫ్, అయూబ్ పాషా, బాజీ, జానీ, మోషే తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి పోటెత్తిన భక్తులు

పెద్ద ఎత్తున పిండ ప్రదానాలు

భారీగా తరలివచ్చిన పశు జాతి

విశాలాంధ్ర అవనిగడ్డ : మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామంలో వేంచేసి ఉన్న బాలకోటేశ్వర స్వామి వారిని భక్తులు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి కృష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల శివనామస్మరణలతో హోరెత్తింది. తెల్లవారుజాము నుండే శివరాత్రి జాతర మహోత్సవం లో భాగంగా మండల నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి, స్వామి వార్లను దర్శించుకున్నారు. పశుపతి దేవుడుగా పూజలు అందుకుంటున్న బాలకోటేశ్వర స్వామి వారిని పశు జాతిని సక్రమంగా చూడాలని కోరుతూ మేకలు, గొర్రెల కాపరులు పశుజాతి పశుపోషకులు భారీగా తరలి వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయించారు. గ్రామంలోని భక్తులు ప్రభలు కట్టి మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు. జనసేన నాయకులు మాదివాడ వెంకట కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ల ఆధ్వర్యంలో 6 వేల మంది భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించి భక్తుల దాహర్తిని తీర్చారు. వేకనూరు పి.హెచ్.సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా అవసరం అయిన వారికి మందులు పంపిణీ చేశారు. దేవస్థాన అధికారులు భక్తులకు క్యూ లైన్లు, దైవదర్శనం ఏర్పాట్లు, ప్రసాద పంపిణీ వంటి కార్యక్రమాలను పర్యవేక్షించగా మత్స్యశాఖ ఎడి సునీత ఆధ్వర్యంలో 20 పడవలు, 15 మంది గజ ఈతగాళ్ళను ఏ విధమైన ప్రమాధాలు జరగకుండా ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన చిన్నారి గత 4 సంవత్సరాలుగా మహాశివరాత్రికి ప్రభను కట్టి మ్రొక్కులు తీర్చుకుంటున్నారు. శివరాత్రి మహోత్సవంలో భాగంగా కృష్ణానదిలో స్నానాలు ఆచరించి పిండ ప్రదానాలు సమర్పించడానికి పెద్ద ఎత్తున వంశోధారకులు తరలివచ్చారు. ఈ శివరాత్రిలో జంగం దేవర, గంగిరెద్దులు, విన్యాశాలు, మేళతాళాలతో నాట్యాలు చేయించారు. గంగిరెద్దుల వారితో పితృదేవతలను పొగిడించడం ఆనవాహితిగా వస్తున్న కార్యక్రమంలో భాగంగా అక్కడ బారులు తీరారు. మరుగు దొడ్ల నిర్మాణం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయగా డిఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆలయ హుండీ ఆదాయం రూ. 73000 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం దేవాలయ అధికారులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీలను లెక్కించగా 73,272 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. గత సంవత్సరం 64,849 రూపాయలు రాగా, ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే 8,423 రూపాయల ఆదాయం పెరిగినట్లుగా ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు.

అన్ని వర్గాలకు ప్రభుత్వం భరోసా: ఆసీఫ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్రంలో అన్ని వర్గాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం భరోసా ఇస్తుందని ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆసిఫ్ అన్నారు. విజయవాడ 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బరెల్‌గ్రౌండ్‌లో సుమారు రూ.18.70 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆసిఫ్, స్థానిక ముస్లిం ప్రముఖులు, పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. ఆసిఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింల సంక్షేమానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చాలా ప్రాధాన్యతనిచ్చి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నారని వివరించారు. నియోజకవర్గంలో అపూర్వమైన అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. వందల కోట్ల మేర జరిగిన అభివృద్ధి ప్రజలకు ఉపయుక్తంగా ఉంటున్నాయని వివరించారు. ప్రస్తుతం చేపట్టిన పనుల వలన ఈ ప్రాంగణంలో ఎదుర్కొంటున్న సమస్యలు నివారించబడతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ గౌస్‌మొహిద్దీన్, పార్టీ మైనార్టీ సెల్ నేత షేక్ హయాత్, వివిధ మసీదు కమిటీల ప్రముఖులు ఎస్‌బీఎస్ మౌలాలి, బాబు, బషీర్, కరిముల్లా, ముజిబ్, సుభానీ, షష్మ, బీవీరెడ్డి, నయామ్, బడామియా పాల్గొన్నారు.

ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలతో అలరించే జీ తెలుగు తాజాగా పిఠాపురం వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అశేష ప్రేక్షకాదరణ పొందుతున్న జీ తెలుగు సీరియల్స్ ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించిందనీ, అభిమాన ప్రేక్షకుల మధ్య ఘనంగా జరిగినట్లు తెలియజేశారు. ఆర్య-అనుల నిండు నూరేళ్ల సావాసం, ఈ నెల 10 వ తేది మధ్యాహ్నం 12 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. జీ తెలుగు ఇటీవల పిఠాపురలో ప్రముఖ నటీనటులతో కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యాంకర్ శ్యామల వ్యాఖ్యాతగా వ్యవహరించగా విజయవంతంగా కొనసాగుతున్న 'నిండు నూరేళ్ల సావాసం', 'ప్రేమ ఎంత మధురం' నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించడమే కాకుండా పలు బహుమతులను కూడా పంచి వారి సంతోషంలో పాలుపంచుకున్నారన్నారు. ఈ రెండు సీరియల్స్ తమ నటనతో అలరిస్తున్న బాలనటుల ప్రదర్శనలు ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకున్నాయి. జీ తెలుగు నటీనటులు తమ అభిమానులతో సెల్ఫీలు దిగడం, బహుమతులతో సర్‌ప్రైజ్ చేయడంతోపాటు వారిని పలకరించి ముచ్చటించారు. దేవాలయాల సందర్శన నుంచి అభిమానుల ఇళ్లలో ఆనందాన్ని పంచడం వరకు ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు చెరగని అనుభూతులు పంచారు. ఘనంగా జరిగిన ఈ సరదా సంబరాన్ని జీ తెలుగు వేదికగా మీరూ మిస్ కాకుండా చూసేయాలని కోరారు.

గర్భిణీలకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-కంచికచర్ల: అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా కంచిక చర్ల మండలం పేరకలపాడు సర్పంచ్ మన్నె సాత్విక గ్రామంలో గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. పేరకల పాడు పంచాయతీ కార్యాలయంలో శుక్రవా రం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రాజ్యాధికారంలో స్త్రీ భాగస్వామ్యం పెరగాలని, స్త్రీ నిర్ణాయక శక్తిగా ఎదగాలని, తమ పిల్లల్ని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లగిరి వెంకటరావమ్మ, వార్డ్ మెంబర్లు మాణిక్యం,అంగన్వాడీ సిబ్బంది ఆశ వర్కర్, మహిళలు పాల్గొన్నారు.

మహాదేవునికి వీణా స్వర హారతులు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు సమితి కార్యాలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్య మహతి సంగీత విద్యాపీఠం వీణాభ్యాసకులు పలువురు వాగ్గేయకారుల కృతులను, కీర్తనలను, సంకీర్తనలను శ్రావ్యంగా వాయించి మహాదేవునికి స్వర హారతులు అందించారు. లిఖిత, సాత్విక, కార్తికేయ చరణ్, సౌందర్య, సాహితి, శివప్రియ, కృష్ణవేణి, జయశ్రీ, మాధురి, లేహవర్ణ తదితరులు వాయించి వినిపించగా వీరికి వయోలిన్ తో చిట్టా శ్రీనివాస్ మృదంగంతో ప్రముఖ మృదంగ విద్వాంసురాలు కె. జగన్మోహిని సహకరించారు. సంగీత పర్యవేక్షణ చిట్టా రామలక్ష్మి చేయగా నిర్వహణ సమితి ప్రధాన కార్యదర్శి సివి రావు చేశారు.

హరహర మహాదేవ శంభో శంకర

విశాలాంధ్ర -మోపిదేవి : హర హర మహాదేవ శంభో శంకర నమ స్మరణతో దక్షిణ కాశీగా పేరుగాంచిన పెదకళ్ళేపల్లి గ్రామం మారుమోగిపోయింది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెదకళ్లేపల్లి భక్తులతో కిక్కిరిసింది. కృష్ణానది తీరంలో స్నానమాచరించి పితృదేవతలకు పిండ ప్రదానాలు సమర్పించడానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. భక్తులు క్రతువులు పూర్తి చేసి స్వయంభుగా కొలువుతీరిన శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు దేవస్థానానికి పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అవనిగడ్డ డిఎస్పి మురళీధర్ ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ, పులిహోర ప్రసాదం అన్న సమారాధనలను ఏర్పాటు చేశారు.

జిల్లా పరిషత్ సీఈవో వీర్ల జ్యోతి బసు, యువనేత సింహాద్రి వికాస్ బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ లు శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.